**PROCEEDINGS OF THE STATE PROJECT DIRECTOR, RAJIV VIDYA MISSION(SSA), ANDHRA PRADESH, HYDERABAD**

*Present: Mrs. V. Usha Rani, IAS.,*

**Proc. Rc. No. 450/RVM(SSA)/C1/2012,** **Dated: 25.08.2012.**

Sub: RVM (SSA), A. P., Hyderabad – Pedagogy Wing – : Communication of model unit and terminal test papers for classes I to VIII based on academic standards to DPOs - Reg.

*****

All the District Educational Officers and the Project Officers of RVM (SSA) in the state are informed that the Pedagogy wing, SPO, RVM (SSA) has prepared the model unit and terminal test papers for classes I to VIII, which are designed as per the academic standards prescribed by SCERT in all subjects. They are further informed that the soft copies of these questions papers are being sent through e-mail and the same may be communicated to school complexes and MRCs either through e-mail or by posting the materials in the website of concerned DPO. In turn the MEOs and School complex HMs shall be instructed to communicate the materials to respective schools either through soft copies (e-mail, CD) or hard copies.

The DEOs and POs are requested to send the proper instructions to the school HMs that these question papers are only model papers, the teachers of respective schools have to prepare their own question papers and conduct the test/examination accordingly. Further the DEOs and POs are also informed that preparation of question papers for the unit test/terminal test shall be made as one of the agenda for the coming school complex meetings, this may enable the teachers to have thorough discussions on preparation of question papers, which will facilitate in preparation of teacher made tests to be conducted at the school level.

Sd/- RAJRAM PUNNA

**For State Project Director.**

To
All the District Educational Officers in the State.
All the Project Officers of RVM (SSA) in the State.
All the Principals of DIETs in the State.

# రాజీవ్ విద్యా మిషన్ (ఎస్.ఎస్.ఎ), ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు

## ప్రశ్నపత్రాల తయారీ - సూచనలు

## గణిత శాస్త్రం

- మీకు ఇవ్వబడిన ప్రశ్నపత్రాలు నమూనాలు మాత్రమే
- ఉపాధ్యాయుడు స్వయంగా ఆయా తరగతుల విషయ ప్రాధాన్యత, పరీక్ష తీరు (యూనిట్ / టర్మినల్) మరియు విద్యార్థుల స్థాయి ఆధారంగా ప్రశ్నపత్రాలు తయారు చేసుకోవాలి.
- ప్రతి ప్రశ్నపత్రానికి భారత్వ పట్టికలు ఇవ్వబడినవి. ఉపాధ్యాయుడు తాను తయారు చేయబోయే ప్రశ్నపత్రానికి ముందుగానే భారత్వాలను విషయ ప్రాధాన్యతను బట్టి తప్పనిసరిగా నిర్ణయించుకోవాలి. లేకుంటే ప్రశ్నపత్రము అసమగ్రంగా ఉండి విశ్వసనీయత కోల్పోవును.
- గణితంలో గల విద్యా ప్రమాణాల (5 అంశాల) ఆధారంగా ప్రశ్నపత్రాన్ని రూపొందించుకోవాలి. అధ్యాయాన్ని బట్టి ప్రమాణాల భారత్వం మారు అవకాశం ఉంది. దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రశ్నపత్రాన్ని రూపొందించుకోవాలి.
- ప్రతి ప్రశ్నపత్రంలో సాధ్యమైనంత వరకు అన్ని విద్యాప్రమాణ అంశాలను పరగణనలోనికి తీసుకోవాలి.
- యూనిట్ పరీక్షలో 1 నుండి 4 తరగతుల వరకు మౌఖిక ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. టర్మినల్ పరీక్షకు 1, 2 తరగతులకు మాత్రమే మౌఖిక ప్రశ్నలు ఇవ్వబడ్డాయి.

| తరగతి | యూనిట్ పరీక్షలో ప్రశ్నల సంఖ్య | | టర్మినల్ పరీక్షలో ప్రశ్నల సంఖ్య | |
|---|---|---|---|---|
| | మౌఖిక | లిఖిత | మౌఖిక | లిఖిత |
| I | 5 | 4 | 10 | 15 |
| II | 5 | 4 | 10 | 15 |
| III | 2 | 7 | - | - |
| IV | 2 | 7 | - | - |

- మౌఖిక పరీక్షలో వేరు వేరు విద్యార్థులకు వేరు వేరు ప్రశ్నలు వేయాలి.

❖ యూనిట్ పరీక్షకు 50 ని॥లు, టర్మినల్ పరీక్షకు $2\frac{1}{2}$ గంటలు కాల పరిమితిని దాదాపుగా కేటాయించాలి.

❖ విద్యా ప్రమాణం వారీగా గ్రేడులు నమోదు చేయడానికి వీలుగా జవాబు పత్రంతో పాటు ప్రశ్న పత్రాన్ని జతపరచాలి.

## గ్రేడింగ్ విదానం:

A) **ప్రశ్నల వారీ గ్రేడింగ్ విధానం**

$A^+ \rightarrow$ Out standing

$A \rightarrow$ Excellent

$B^+ \rightarrow$ Good

$B \rightarrow$ Fair

$C \rightarrow$ Needs help

ప్రశ్నకు ఇచ్చే గ్రేడు ఈ కింది విధంగా Points ఇవ్వాలి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| Grade | → | $A^+$, | A, | $B^+$, | B | C |
| Points | → | 5 | 4 | 3 | 2 | 1 |

**B)** **ప్రశ్నల వారీ గ్రేడింగ్ విధానం**

గ్రేడులకు పైన సంబంధించిన విధంగా పాయింట్లను ఇచ్చి విద్యా ప్రమాణాల వారీగా మరియు గణితంలో మొత్తం పై గ్రేడును కింది విధంగా నిర్ణయించండి.

$$\text{సబ్జెక్టు గ్రేడు} = \frac{\text{విద్యా ప్రమాణానికి (అన్ని ప్రశ్నల గ్రేడులకు) వచ్చిన పాయింట్లు}}{\text{విద్యా ప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$$

| | | |
|---|---|---|
| A+ | : | 4.1 to 5 |
| A | : | 3.1 to 4 |
| B+ | : | 2.1 to 3 |
| B | : | 1.1 to 2 |
| C | : | 0 to 1 |

## UNIT TEST – BLUE PRINT

| Class | Problem Solving | | Reasoning proof | | Communi-cation | | Connection | | Represen-tation | | Total | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Oral | Written | Oral | Written | Oral | Written | Oral | Written | Oral | Written | Oral | Written | Total |
| I | 2 | 1 | 2 | 1 | 1 | 0 | 0 | 1 | 0 | 1 | 5 | 4 | 9 |
| II | 2 | 1 | 2 | 1 | 1 | 0 | 0 | 1 | 0 | 1 | 5 | 4 | 9 |
| III | 0 | 3 | 1 | 2 | 1 | 0 | 0 | 1 | 0 | 1 | 2 | 7 | 9 |
| IV | 0 | 3 | 1 | 2 | 1 | 0 | 0 | 1 | 0 | 1 | 2 | 7 | 9 |
| V | 0 | 3 | 0 | 3 | 0 | 1 | 0 | 1 | 0 | 1 | 0 | 9 | 9 |
| VI | 0 | 3 | 0 | 3 | 0 | 3 | 0 | 1 | 0 | 1 | 0 | 11 | 11 |
| VII | 0 | 3 | 0 | 3 | 0 | 3 | 0 | 1 | 0 | 1 | 0 | 11 | 11 |
| VIII | 0 | 3 | 0 | 3 | 0 | 3 | 0 | 1 | 0 | 1 | 0 | 11 | 11 |

## SUMMATIVE TEST – BLUE PRINT

| Class | Problem Solving | | Reasoning proof | | Communi-cation | | Connection | | Represen-tation | | Total | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Oral | Written | Oral | Written | Oral | Written | Oral | Written | Oral | Written | Oral | Written | Total |
| I | 2 | 3 | 2 | 3 | 2 | 3 | 2 | 3 | 2 | 3 | 10 | 15 | 25 |
| II | 2 | 3 | 2 | 3 | 2 | 3 | 2 | 3 | 2 | 3 | 10 | 15 | 25 |
| III to VIII | 5 | | 5 | | 5 | | 5 | | 5 | | 25 | | |

# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# ప్రశ్నాపత్రాల తయారీ - సూచనలు
# సామాన్యశాస్త్రము / జీవశాస్త్రం / భౌతిక రసాయన శాస్త్రాలు

- మీకు ఇవ్వబడిన ప్రశ్నాపత్రాలు నమూనాలు మాత్రమే. ఉపాధ్యాయులు ఆయా తరగతుల విషయ ప్రాధాన్యత, పరీక్ష తీరు (యూనిట్ / టెర్మినల్), విద్యార్థుల స్థాయి ఆధారంగా స్వంతంగా ప్రశ్నాపత్రాలు తయారు చేసుకోవాలి.
- ప్రతి ప్రశ్నాపత్రానికి భారత్వ పట్టికలు ఇవ్వబడినాయి. ఉపాధ్యాయుడు తాను తయారు చేసుకోబోయే ప్రశ్నాపత్రానికి ముందుగా భారత్వాలను తప్పని సరిగా నిర్ణయించుకోవాలి. లేని యెడల ప్రశ్నాపత్రం అసమగ్రంగా ఉండి విశ్వసనీయత కోల్పోతుంది.
- ప్రశ్నాపత్రాన్ని విద్యాప్రమాణాల ఆధారంగా (ఏడు విద్యాప్రమాణాలు నిర్ణయించబడటం మీకు పరిచయమే) రూపొందించుకోవాలి. ఒక్కొక్క అధ్యాయము ఒక్కొక్క ప్రమాణానికి అధిక ప్రాధాన్యతను యిచ్చే విధంగా ఉండవచ్చు. కాబట్టి ఆయా ప్రాధాన్యాలను గుర్తించి ప్రశ్నాపత్రాన్ని రూపొందించుకోవాలి.
- అన్ని విద్యాప్రమాణాలను పరిగణనలోనికి తీసుకోవాలి. ఏదైనా పాఠ్యాంశంలో ఒక విద్యాప్రమాణానికి సంబంధించి ప్రశ్నలు రూపొందించడం అసాధ్య మైనపుడు, తప్పని పరిస్థితుల్లో ఆ ప్రమాణాన్ని ఆపరీక్షకు మాత్రమే మినహాయించుకోవాలి.
- ప్రయోగాలు, సమాచార నైపుణ్యాలు, ప్రాజెక్టు పనులకు సంబంధించి విద్యార్థులచే నిర్వహించబడిన వాటిపై ప్రశ్నలు ఇవ్వాలి.

  లేదా

  ఇది వరకే నిర్వహించబడి ఉంటే అప్పటికే రికార్డు చేయబడిన ప్రతిస్పందనలను అనుసరించి విద్యార్థుల ప్రగతిని మదింపు చేసి ప్రస్తుత ప్రశ్నాపత్రంలో జవాబుగా నమోదు చేయాలి.

  లేదా

  పరీక్ష ముందు రోజులలో కాని తర్వాత రోజులలో కాని వీలున్న కొన్ని ప్రయోగాలను వ్యక్తిగతంగా కాని జట్టులుగా కాని ఇచ్చి ప్రయోగ నిర్వహణ తీరును ఉపాధ్యాయుడు పరిశీలించి విద్యార్థులను అంచనా వేయాలి.
- ప్రశ్నాపత్రంలో కొన్ని ప్రశ్నలు (ప్రశ్నాపత్రం మొదట్లో ప్రశ్నసంఖ్యలు యివ్వబడ్డాయి) ఉపాధ్యాయులు చదివి విద్యార్థులచే నిర్వహింపచేయాలి. గ్రేడింగ్ యివ్వాలి.
- 3, 4 తరగతులలో మౌఖిక ప్రశ్నలు ఇవ్వబడినాయి. వాటికి సుమారు 30 శాతం (3వ తరగతి), 20 శాతం (4వ తరగతి) భారత్వం యివ్వబడింది.
- ప్రశ్నలు విద్యాప్రమాణాల విభాగాలుగా ఇవ్వబడినాయి. వాటిలోనే వ్యాసరూప, లఘు, సమాధాన, నిర్ధిష్టోత్తర ప్రశ్నలుగా ఉండాలి.
- యూనిట్ పరీక్షలు 50 ని॥ల కాలం, టెర్మినల్ పరీక్షలు రెండు గంటల కాలానికి రూపొందించబడినది. (ప్రాజెక్టులు, ప్రయోగాలు మినహా).

- వ్యాసరూప ప్రశ్నలకు సుమారుగా 4 నుండి 5 ని॥ సంక్షిప్త సమాధాన ప్రశ్నలకు 2 నుండి 3 ని॥ నిర్దిష్టోత్తర ప్రశ్నలకు 11/2 ని ॥గా ప్రశ్నాపత్రం రూపొందించబడినది.
- మౌఖిక ప్రశ్నలు అందరు విద్యార్థులకు ఒకే ప్రశ్న కాకుండా ముందుగా కొన్నింటిని (ప్రశ్నలనిధి) తయారు చేసుకుని ఉంచుకోవాలి.
- ప్రశ్నాపత్రాలలోని రోమన్ సంఖ్యలు విద్యాప్రమాణాలను తెలియజేస్తాయి.

## ప్రశ్నల వారీ గ్రేడింగ్ విధానము.

| గ్రేడు | గ్రేడు విలువ (నుండి - వరకు) | గ్రేడ్ వివరములు | విలువ |
|---|---|---|---|
| "C" గ్రేడు | 0 నుండి 1 వరకు | (తప్పని సరిగా సహాయం అవసరం) Need Help | 1 |
| "B" గ్రేడు | 1.1.నుండి 2 వరకు | (పర్వాలేదు) Fair | 2 |
| "B+" గ్రేడు | 2.1 నుండి 3 వరకు | (తృప్తికరం) Good | 3 |
| "A" గ్రేడు | 3.1 నుండి 4 వరకు | (ఉన్నత ప్రగతి) Excellent | 4 |
| "A+" గ్రేడు | 4.1 నుండి 5 వరకు | (అత్యున్నత ప్రగతి) Out Standing | 5 |

ప్రతి ప్రశ్నకు ప్రశ్నాపత్రంపై గ్రేడ్‌లు మాత్రమే నమోదు చేయండి.

**సబ్జెక్టు గ్రేడ్ నిర్ణయం**

గ్రేడ్‌లకు పైన సూచించిన విధంగా పాయింట్లను యిచ్చి పూర్తి గ్రేడ్‌ను క్రింది విధంగా నిర్ణయించండి.

$$= \frac{\text{విద్యాప్రమాణానికి వచ్చిన పాయింట్లు}}{\text{విద్యా ప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$$

| A+ | A | B+ | B | C |
|---|---|---|---|---|
| 4.1. to 5 | 3.1 to 4 | 2.1 to 3 | 1.1. to 2 | 0 to 1 |

**ఉదాహరణ :**

4వ తరగతి లోని టెర్మినల్ పరీక్షలో మొదటి విద్యాప్రమాణంలో (విషయ అవగాహన) 5 ప్రశ్నలు యివ్వబడ్డాయి. వాటికి క్రింది విధంగా గ్రేడ్‌లు యివ్వబడినయని అనుకుంటాం.

| Prints | Q1 | Q2 | Q3 | Q4 | Q5 |
|---|---|---|---|---|---|
| Grade | A+ | A | B | C | B+ |

అంటే Q1 = 5, Q2 = 4, Q3 = 2, Q4 = 1, Q5 = 3 గా చెప్పవచ్చు.

$$\text{గ్రేడు} = \frac{\text{విద్యాప్రమాణంలోని ప్రశ్నలన్నింటికి కలిపించిన పాయింట్లు}}{\text{ప్రమాణంలోని ప్రశ్నల సంఖ్య}}$$

$$= \frac{5+4+2+1+3}{5} = \frac{15}{5} = 3$$

= B+ (తృప్తికరము)